

# సూర్య

దిన పత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,9 అక్టోబర్ 2025

8 పేజీలు


## బాణాసంచా ఫ్యాక్టరీలో..

# భారీ అగ్ని ప్రమాదం






- ఆరుగురు కార్మికులు సజీవ దహనం
- భయంతో పరుగులు పెట్టిన కొందరు కార్మికులు
- చికిత్స పొందుతూ ఒకరి మృతి
- యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా గుర్తించిన అధికారులు
- భారీగా మందుగుండు తయారీతోనే ప్రమాదం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హెూంమంత్రి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించిన హెూంమంత్రి
- అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరం, అందరినీ ఆదుకుంటాం : మంత్రి సుభాష్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం బుధవారం జరిగింది. రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణాసంచాతయారీకేంద్రంలో పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. మంటల్లో చిక్కుకుని ఆరుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మరి కొందరికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనపర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలినవారిని ప్రైవేట్ ఆస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. హెూం మంత్రి అనిత హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు సమర్థవంతంగా అందేలా అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. క్షతగాత్రులను ఆదుకుంటామన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గణపతి గ్రాండ్ బాణాసంచా యాజమాన్యం

- మిగతా 2 లో..



తీవ్ర నిర్లక్ష్యం వల్లే ఇంత పెద్ద అగ్ని ప్రమాదం సంభవించిందని, ఈ నిర్లక్ష్యం ఖరీదు ఏడు ప్రాణాలని ప్రజలు చెబుతున్నారు. రాయవరం గణపతి గ్రాండ్ బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

## నత్తల నిర్మూలనకు చర్యలు

-కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఆఫ్రికా నత్తల నిర్మూలనకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. బుధవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టరేట్‌లో ఉద్యానశాఖ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నల్లజర్ల, కోరుకొండ, సీతానగరం,తాళ్లపూడి,అనపర్తి,రాజానగరం మండలాల్లో సుమారు 176హెక్టార్లలో ఉద్యాన పంటలపై ఆఫ్రికా నత్తల ప్రభావం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.నిమ్మ, బొప్పాయి,

- తరువాయి 2లో..

## బాణాసంచా పేలుళ్లు మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సుభాష్

- అమరావతి నుంచి నేరుగా రాయవరం చేరుకున్న మంత్రి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు
- బాణాసంచాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం కొమరిపాలెంలో బుధవారం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదంలో మరణించిన కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే ఎస్ఐపిబి సమావేశానికి హాజరైన మంత్రి ఈ విచారకర సంఘటన విషయం తెలియగానే హుటాహుటిన బయలుదేరి రాయవరం చేరుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తొలుత ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే

- తరువాయి 2లో..

## రాయితీల ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

- కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పరిశ్రమల అభివృద్ధికి ఎగుమతుల పెంపుదల కోసం ఆవశ్యకమైన అనుమతులు, రాయితీల ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్స హించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు 16వ 'జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక మండలి' సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా

- తరువాయి 2లో..

# బాణాసంచా ఫ్యాక్టరీలో... భారీ అగ్ని ప్రమాదం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,మండపేట నియోజకవర్గం,రాయవరం మండలంలోని,రాయవరం శివారు ప్రాంతంలో శ్రీ గణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్ అను బాణాసంచా తయారీ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో బాణాసంచా కేంద్ర యజమాని వెలుగుబంటి సత్యనారాయణమూర్తితో సహా ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయలు కావడంతో హుటాహుటిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతున్నవారిలో కొంతమంది ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మృతి చెందిన ఏడుగురిలో నలుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నట్లు సమాచారం. గత 93 సంవత్సరముల నుండి వెలుగుబంటి వారి కుటుంబమునకు చెందిన వారు బాణాసంచా తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఎప్పుడు, ఏ విధమైన బాధాకరమైన సంఘటనలు చోటు చేసుకోలేదు. ఎప్పటినుండో లైసెన్స్ పొంది, తయారీ కేంద్రానికి అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్ అన్నింటినీ ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచుకొని తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. బుధవారం మిషన్‌పై మతాబ మందును తయారు చేస్తున్న తరుణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న పేలుడు సామాగ్రిపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, తయారీ కేంద్రం అంతట వ్యాప్తి చెందాయని స్థానికులు చెబుతున్నారు. ఆ సమయంలో తయారీ కేంద్రంలో సుమారుగా 40 మంది తయారీ కార్మికులు తమ పనిలో నిమగ్నమై ఉన్నట్లు సమాచారం. అగ్నిప్రమాదం చోటుచేసుకున్న వెంటనే కొంతమంది బయటకు పరుగులు తీయగా, మరి కొంతమంది సరిహద్దులో ఉన్న పంట పొలాలలోకి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఆరుగురు అక్కడికక్కడే అగ్నికి ఆహుతై ప్రాణాలు కోల్పోగా, చికిత్స పొందుతున్నవారిలో ఒకరు మృతి చెందినట్లు తెలిసింది. సంఘటన జరిగిన వెంటనే ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉండడంతో ఆ ప్రాంతం అంతట విషాద వాతావరణం అలుముకుంది. దీపావళి సమీపిస్తున్న తరుణంలో పది రోజుల క్రితమే అధికారులు తనిఖీలు నిర్వహించినట్లుగా సమాచారం. అధికారులు తనిఖీలు నామమాత్రంగా ఉన్నాయని, అగ్ని ప్రమాద నియంత్రణ సామాగ్రి కూడా అలంకారప్రాయంగా ఉన్నాయని, అధికారులలో కొంతమంది కాసులకు కక్కుర్తి పడి నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. సంఘటన జరిగిన వెంటనే రెవెన్యూ, పోలీస్, ఫైర్ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు తదితరులు అగ్ని ప్రమాద ప్రాంతానికి చేరుకుని, వివరాలను అడిగి తెలుసుకుని మృతులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

# రాయితీల ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

మొదటిపేజి తరువాయి

ఆయన సింగిల్ విండో (ఏక గవాక్ష) విధానం ద్వారా అనుమతుల మంజూరుపై క్షుణ్ణంగా సమీక్షించి అనుమతులు మంజూరును వేగవంతం చేయాల న్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 59 యూనిట్లకు ఆమోదం తెలిపారు. జిల్లాలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ వంటి మేజర్ ప్రాజెక్టులు ఏర్పాటుకై చర్యలు చేపట్టాలన్నారు. ఎంఎస్ఎం ఈ కింద క్లస్టర్ డెవలప్మెంట్ పథకం ద్వారా వ్యవసాయ అనుబంధ విలువ ఆధారిత యూనిట్లు తీసుకురావాలన్నారు. ఉదయం వర్క్‌షాప్‌లు సమర్థవంతంగా నిర్వహించి యూనిట్లు నిర్వహిస్తున్న, నిర్వహించడానికి ముందుకు వస్తున్నవారిని అన్ని విధాలా ప్రోత్సహించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర వంటి యాప్‌ల ద్వారా ప్రోత్సాహాన్ని అందించాల న్నారు. ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అవుట్ రీచ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ అగ్రి బేసిడ్ యూనిట్లు స్థాపనకు సంకల్పించాలన్నారు. క్వాయర్ పరిశ్రమల స్థాపనకు మూడు రాష్ట్రాలలో ఎక్స్పోజర్ విజిట్లు నిర్వహించి డిపిఆర్లు రూపొందించాలని ఆదేశించారు. అవసరమైన అనుమతులు ఇస్తూ, దరఖాస్తుల ప్రణాళికను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ యువజన ద్వారా కులవృత్తులను అన్ని విధాల అవ గాహన కల్పిస్తూ ప్రోత్స హించాలన్నారు. పారిశ్రామిక వేత్తలకు, ముఖ్యంగా యువ తకు పథకాల లబ్ధిదారులకు ప్రోత్సాహక మార్గదర్శనం చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్పత్తి, ఎగుమతుల లక్ష్యాదుల సాధన కోసం పాటుప డాలన్నారు. పరిశ్రమల మంజూరులో జాప్యాలను నివారించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ, ఏడి శివరాం ప్రసాద్, డిఆర్డిఏ పిడి గాంధీ, సిడ్బి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, డ్వామా పిడి మధుసూదన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాలలో పాల్గొన్న ఆదిత్య విద్యార్థినులు






**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాలలో జాతీయ సేవా పథకం విద్యార్థినీలు కాకినాడ అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన వన్యప్రాణి వారోత్సవాలలో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న యన్.రామచంద్రరావు జిల్లా అటవీశాఖాధికారి మాట్లాడుతూ కోరింగ అభయరణ్యంలో ఫిషింగ్ క్యాట్, వివిధ రకాల వలస పక్షులు వస్తూ మన కోరింగను అహ్లాదకరంగా, ఆరోగ్యకరంగా మారుస్తున్నాయని తెలిపారు.

వన్యప్రాణులు వాటి నివాసాలను కోల్పోతున్నాయని అందుకే జనావాస ప్రాంతాలకు వస్తున్నాయని అన్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వరప్రసాద్, మాట్లాడుతూ భారతదేశంలో మన కోరింగ అభయారణ్యం రెండవ అతిపెద్ద అడవిగా పేర్కొనబడింది. ఈ అడవులు ఎంతో ముఖ్యమైనవి, ఎందుకంటే ఇవి తీరప్రాంతాన్ని కోత నుండి కాపాడుతాయి అని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ అటవీ శాఖ నిర్వహిస్తున్న పర్యావరణహిత కార్యక్రమాలకి తమ విద్యార్థినుల ప్రోత్సహం ఎల్లప్పుడు వుంటుందని వివరించారు. ఈ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్ పోటీలలో తమ విద్యార్థినులు గెలుపొందారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గోని విజేతలుగా నిలిచిన విద్యార్థినులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ప్రిన్సిపాల్ కె.కరుణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారి కె.నవ్య మరియు అధికసంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# నత్తల నిర్మూలనకు చర్యలు

మొదటిపేజి తరువాయి

కూరగాయల పంటల్లో ఈ నత్తలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయన్నారు. కానీ పంటల ఉత్పత్తి మీద ఇప్పటివరకు ఈ నత్తల ప్రభావం ఏమి లేదు అని ఉద్యాన శాఖ అధికారులు వివరించారన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నత్తల నిర్మూలనకు వివిధ పద్ధతులపై ప్రదర్శనలతో కూడిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. నత్తలను చేతితో సేకరించి ఉప్పు ద్రావణంలో వేయడం, కాపర్ సల్ఫేట్ మరియు ఫెర్రస్ సల్ఫేట్ ద్రావణాలను పిచికారీ చేయడం, మెటా డిఎన్ మందును పొలాల్లో వేయడం వంటి చర్యల ద్వారా నత్తలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చని తెలిపారు. ఉప్పు ద్రావణంలో ముంచిన గన్ని బ్యాగులను పొలాల గట్లపై ఉంచితే, నత్తల వ్యాప్తి ఇతర పొలాలకు చేరకుండా అడ్డుకోవచ్చని వివరించారు.రైతులు ఉద్యాన శాఖ అధికారులు సూచించిన విధానాలను పాటిస్తూ నత్తల నిర్మూలన చర్యల్లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉద్యాన పంటలకు సంబంధించి 1,32,101 ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తయిందని, ఇది 81.75 శాతం అని తెలిపారు. మిగిలిన నమోదు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మెట్ట ప్రాంతాలలో ఆయిల్ ఫామ్ ను విస్తరించేలా చర్యలు చేపట్టాలన్నారు. వీ×ణఒ, =ఖవ్ పథకాల కింద జిల్లాలో ప్యాక్ హౌస్ లు, సోలార్ డ్రయ్యర్స్,కోల్డ్ రూమ్ లను నిర్మించుకోవడానికి ప్రభుత్వం రాయితీలు అందిస్తున్న నేపథ్యంలో ఆ దిశగా రైతులు, ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌లను ప్రోత్సహించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 6000 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ విధానం ద్వారా పంటలను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటివరకు 3573 మంది రైతులు 4246 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన రైతులను కూడా ప్రోత్సహించి లక్ష్యాన్ని సాధించాలి అని కలెక్టర్ పేర్కొన్నారు.

5 ఎకరాలలోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ రైతులకు మైక్రో ఇరిగేషన్ పరికరాలు ఉచితంగా అందిస్తామని, అదే విధంగా ఇతర రైతులకు 5 ఎకరాలలోపు 90 శాతం, 5-10 ఎకరాలకు 70 శాతం, 10 ఎకరాల పైగా 50 శాతం రాయితీతో పరికరాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. మైక్రో ఇరిగేషన్ విధానం ద్వారా నీటిని పొదుపు చేయడంతో పాటు పంటలకు అవసరమైన తేమను సమర్థవంతంగా అందించవచ్చని, ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో వ్యయభారం తగ్గుతుందని, దిగుబడులు పెరుగుతా యని కలెక్టర్ వివరించారు. నీటి వినియోగ సమర్థత పెరగడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో కూడా పంటలు నిలబడే అవకాశం ఉంటుందని, ఇది రైతుల ఆదాయాన్ని పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి మల్లికార్జున రావు, ఏపీ ఎం ఐ పి. ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గేష్, ఉద్యాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా పేలుళ్లు మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి సుభాష్

మొదటిపేజి తరువాయి

జిల్లా కలెక్టర్‌తో చరవాణి ద్వారా మాట్లాడి జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ బాణాసంచా పేలుడు సంఘటనలో ఏడుగురు మరణించడం తనను తీవ్రంగా కలచివేసింది అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

బాణాసంచా తయారీ కర్మాగారాలు కనీస ప్రమాణాలు పాటించాలన్నారు. భద్రత విషయంలో రాజీ పడకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సంఘటనపైవిచారణ జరిపించి అధికారులనిర్లక్ష్యం ఉంటేతగు చర్యలు తీసుకుంటా మన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి, నాయకులు సుభాష్ వెంట రామచంద్రపురం ఆర్డీవో అఖిల,డి.ఎస్.పి రఘువీర్, అగ్నిమాపక సిబ్బంది, కూటమి పార్టీ ఉండవిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సమాజానికి నిశ్శబ్ద శక్తి స్తంభాలు

## – స్వామి పరిపూర్ణనంద



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ పీఠంలో స్వామి పరిపూర్ణనంద ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన దసరా శరన్నవరాత్రులను కనివిని ఎరగని రీతిలో కొన్ని వేల మంది మహిళలతో మన సనాతన ధర్మ పరిరక్షణ కోసం చేపట్టిన 'మహా శక్తి యాగం' అద్భుత విజయం సాధించిన సందర్భంగా కాకినాడకి చెందిన ప్రముఖ వైద్యులు డా. అడ్డాల సత్యనారాయణ, డా. వీరభద్రరావు, డా. నర్సింగ్, చక్రవర్తి, నిమ్మకాయల వెంకటేశ్వర రావు తదితరులు స్వామిజికి కృతజ్ఞతలు తెలిపారు. స్వామి పరిపూర్ణనంద మాట్లాడుతూ వైద్య వృత్తి సమాజంలో అత్యంత పవిత్రమైనది మరియు కీలకమైనదిగా పరిగణించబడుతుందని, మన కాకినాడ నగరంలో గత రెండున్నర దశాబ్దాలుగా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మంది ప్రజలకు ఆరోగ్య సేవలు అందించిన డా. అడ్డాల సత్యనారాయణ, డా. వీరభద్ర రావు, డా. నర్సింగ్ లాంటి వైద్యులు కేవలం రోగులకు చికిత్స అందించడమే కాకుండా, సమాజ ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం అనేక విధులు నిర్వర్తించారని అభినందించారు. ప్రమాదంలో ఉన్నవారిని కాపాడటం మరియు వారికి సరైన చికిత్స అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యం అని, కష్ట సమయాల్లో మరియు అత్యవసర పరిస్థితుల్లో సామాజిక బాధ్యతను గుర్తించి, పేద, ధనిక తేడా లేకుండా ప్రతి రోగిని కరుణతో చూస్తూ సేవలు అందించాలని కోరారు. వ్యాధులు రాకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు, శుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి అవగాహన కల్పించడం, ప్రజారోగ్య కార్యక్రమాలలో భాగస్వామ్యం, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం మరియు మహమ్మారులు, ఆరోగ్య సంక్షోభాల సమయంలో ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలబడటం, అలాగే వైద్య చికిత్సలో అత్యున్నత ప్రమాణాలను పాటించడం మరియు రోగి భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం చేయాలని కోరారు. అనాథలు మరియు వృద్ధులకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించడం, వారికి అవసరమైన మందులు, శస్త్రచికిత్సలు అందుబాటులో ఉంచడం చేయాలని, వైద్యులు సమాజానికి నిశ్శబ్ద శక్తి స్తంభాలు వంటివారని, వారు చేసే త్యాగాలు మరియు నిరంతర సేవ సమాజ ఆరోగ్యానికి పునాది అని అన్నారు. అనంతరం స్వామి పరిపూర్ణనంద వైద్యులను ఆశీర్వదించి, ఐశ్వర్యాంబిక తల్లి ప్రసాదాలను, కడియాలను అందజేసారు.

# ఈనెల 11న రామచంద్రపురంలో ఉద్యోగ మేళా



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సమన్వయంతో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 11న ఉదయం 10 గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్‌లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో జూనియర్ టెక్నీషియన్ పోస్టుల కొసం ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నవి.

18 నుండి 27 సంవత్సరములు కలిగిన 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా పాస్/ ఫెయిల్ అయిన మహిళా అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులు. ఎంపికైనవారు సుమారు రూ.19,126లు సీటీసీ జీతముతోపాటు ఉచిత వసతి, ఉచిత భోజనము, ఉచిత రవాణాతో హెసూర్, తమిళనాడు (బెంగుళూరు దగ్గరలో)లో పనిచేయవలసి ఉంటుంది.రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుకగల ఉపాధి భవన్‌లో నిర్వహించే ఈ ఇంటర్వ్యూ లను సద్వినియోగం చేసుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు మరిన్ని వివరములు కోసం 9948919949, 9515481671 నెంబర్‌ను సంప్రదించగలరు.

# చింతలపాడు గ్రామంలో పాము కాటుకు గురైన మహిళ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల చింతలపాడు గ్రామానికి చెందిన మడివి దేవమ్మ పాము కాటుకు గురైంది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కనితి మధు, ఉండేటి రమేష్. వెంటనే స్పందించి చింతలపాడు గ్రామం నుంచి లక్ష్మీపురం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి, పాము కాటుకు గురైన మహిళకు వైద్యం అందేలా కృషి చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మధు మాట్లాడుతూ గత నెలలో కూడా పాముకాటుకు గురై ఒక వ్యక్తి మరణించడం జరిగిందని, దగ్గర్లోన ఆసుపత్రి ఉన్నప్పటికీ నాటు వైద్యం చేస్తూ, ఆసుపత్రికి రాకుండా ఉండటం వల్ల ప్రాణాలు కోల్పోయాడని, అటువంటి పరిస్థితి ఎవరికీ కూడా రాకూడదని ఆయన అన్నారు. మడివి దేవమ్మ పాము కాటుకు గురైందని విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న వెంటనే ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని, లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మురళీకృష్ణ అత్యవసర వైద్యం అందించడం జరిగిందని, మహిళకు ప్రాణాపాయం తప్పిందని, కావున ఎవ్వరైన పాము కాటు సంఘటనలు జరిగితే అందుబాటులో వున్న వైద్యశాలకు వెళ్లాలని, మూఢ నమ్మకాలతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని ఆయన తెలిపారు.

# వాలంటీర్ సింగంపల్లి హేమంత్ కుమార్‌కు అభినందనలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జేఎన్‌టీయూకే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకినాడలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ –2కి చెందిన వాలంటీర్ సింగంపల్లి హేమంత్ కుమార్ వెస్ట్ జోన్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రీ–రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ –2025కి ఎంపికైన సందర్భంగా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా.ఎన్.మోహన్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.జి.శ్యామ్ కుమార్ మరియు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారిణి ఎం.వి.ఎస్.వి. కిరణ్మయి అభినందనలు తెలిపారు. ఈ ఎంపిక భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్‌ఎస్‌ఎస్ ప్రీ–రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్–2025 కొరకు చేయబడింది. ఈ శిబిరం గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్‌లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 9 వరకు జరగనుంది. జేఎన్‌టీయూకే ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఈ విజయాన్ని విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొంది. విద్యార్థి సింగంపల్లి హేమంత్ కుమార్ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని, ఎన్‌ఎస్‌ఎస్ యొక్క సేవా భావం, క్రమశిక్షణ, మరియు నాయకత్వ లక్షణాలను ప్రతిబింబించే ఘనత అని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ డా. ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ, "ఇలాంటి గుర్తింపులు విద్యార్థుల్లో సేవా స్ఫూర్తిని, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి" అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. జి.శ్యామ్ కుమార్, యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.వి.ఎస్.వి. కిరణ్మయి విద్యార్థిని అభినందిస్తూ, రిపబ్లిక్ డే క్యాంప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశించారు.

# 'ఇ.డి.సి సభ్యులతో కాఫీ'

## – కోరింగ వైల్డ్ లైఫ్ శాంక్చరీలో అవగాహనా సమావేశం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** సహభాగితా అటవీ నిర్వహణలో భాగంగా "ఇ.డి.సి సభ్యులతో కాఫీ" పేరుతో ప్రత్యేక అవగాహనా సమావేశం బుధవారం చొల్లంగి సి.బి.ఇ.టి నందు కాకినాడ జిల్లా అటవీశాఖాది ,కారి ఎన్.రామచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కోరింగ వైల్డ్ లైఫ్ శాంక్చరీ పరిధిలోని 20 ఇ.డి.సి ల చైర్మన్లు మరియు వైస్ చైర్మన్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, సి.బి.ఇ.టి పర్యాటక అభివృద్ధి, మరియు పర్యాటకులకు అందిస్తున్న సౌకర్యాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

కోరింగ అటవీక్షేత్రాధికారి ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మరియు క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా అటవీశాఖాధికారి ఇ.డి.సిల పాత్ర,మడ అడవుల సంరక్షణ, పర్యాటకాభివృద్ధి మరియు గ్రామీణ జీవనోపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# వెదురు ఉత్పత్తులతో ఆర్థికాభివృద్ధి సాధించాలి





- ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో మహిళా సంఘ సభ్యులు వెదురు ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ అన్నారు. సిరిగిందలపాడు యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో బుధవారం మారేడుమిల్లి, రంపచోడవరం, దేవీపట్నం, గంగవరం మండలాలలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఫారెస్ట్ ప్రొడ్యూసర్ కంపెనీ ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు, పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధిపై ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, డివిజనల్ ఫారెస్ట్ అధికారి రవీంద్రదామ,సబ్ డిఎఫ్ఓ అనూష ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రొడ్యూసర్ ఒకటి ద్వారా ముందుగా రంపచోడవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, గంగవరం మండలాల పరిధిలోని మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా ఈనెల 8వ తేదీ నుండి 9వ తేదీ వరకు రెండు రోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నాలుగు మండలాల్లో కమ్యూనిటీ ల్యాండ్స్‌లో అటవీ హక్కుల చట్టం ద్వారా ఇచ్చిన భూములలో వెదురును అభివృద్ధి చేసి, వివిధ రకాల వస్తువులు తయారుచేసి మార్కెట్ కు పంపే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సీజనల్ ప్రోడక్ట్ సెల్ ద్వారా గిరిజనులతో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ప్రమోటర్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో వెదురు పరిరక్షించుకొనే బాధ్యత ఆయా గ్రామాల ప్రజలపై ఉందన్నారు. వెదురు ఉన్న ప్రాంతాలలో ఎంపిక చేసిన గ్రామాలలో పీసా కమిటీ సభ్యులతో అడవులను పరిరక్షించుకునే విధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. రెండు రోజులపాటు జరిగే వర్క్‌షాప్‌లో అందరూ శ్రద్ధగా విని నేర్చుకొని ఏ విధంగా అభివృద్ధి చెందాలో అవగాహన చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి తెలియజేయడం జరిగింది.

ముందుగా పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్‌లతో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో వై రాజబాబు, ఇండియన్ స్కూల్ బిజినెస్ మెంట్ ప్రతినిధులు హేమంత్, కామిని, నానిబాబు, ఆర్ఓఎఫ్ఆర్ అధికారి జి.ఆనంద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నిర్మల, వీఆర్వో శివకుమార్, వైటిసి మేనేజర్ సుధీన్, నాలుగు మండలాల పీసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం - డాక్టర్ మురళి కృష్ణ



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం కల్పిస్తున్నట్లు వైద్యులు డా. మురళి కృష్ణ తెలిపారు. లక్ష్మీపురం ప్రభుత్వ వైద్యశాలలో గత ఐదు రోజుల క్రితం ఇద్దరు రోగులు జ్వరంతో బాధపడుతూ ఆధుపత్రికి వచ్చారని, వారికి వైద్య పరీక్షలు చేయగా, డెంగ్యూ లక్షణాలు ఉన్నాయని గుర్తించి, వారికి వైద్య సేవలు అందించి జ్వరం నుండి కోలుకునే దిశగా తీసుకురావడం జరిగింది అని, వారికి పూర్తిగా తగ్గిపోవడంతో ఆసుపత్రి నుండి వెళ్ళిపోయారు అని ఆయన తెలిపారు. గత జులై నెల నుండి ఇప్పటి వరకు లక్ష్మీపురం పిహెచ్‌సిలో 30 డెంగ్యూ, మలేరియా 21, డిలవరి కేసులు 11, పాయిజన్ కేసులు 18, స్నేక్ బైట్ కేసులు 8, వైరల్ ఫివర్ 174 వచ్చాయని, వాటిని మెరుగైన వైద్యంతో తగ్గించమని తెలిపారు. ఇంకా ఎవరైన గ్రామాల్లో జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, ఇతర కారణాలతో బాధ పడుతూ ఎవరి దృష్టికైనా వస్తే లక్ష్మీపురం ప్రభుత్వ వైద్య శాలను సంప్రదించాలని, ఇక్కడ వైద్యం అందించేందుకు వైద్య సిబ్బందితో పాటు, రోగులకు అవసరమైన ల్యాబులు, మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాంబాల నాగేశ్వరావు, జనసేన నాయకులు మొల సతీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ పురస్కార గ్రహీతలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి



- వచ్చే ఏడాది మరిన్ని పురస్కారాలు అందుకోవాలి
- స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలి
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు, మంచి ఆహారం ఎంత అవసరమో, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాల గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ స్వచ్ఛ పంచాయతీగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, కె.ఎస్.కృష్ణమాచార్యులు, రావులపాలెం డిపో మేనేజర్ వై.వి.వి.ఎమ్. కుమార్‌ను జిల్లా స్థాయిలో పురస్కారాలు అందుకున్న కొత్తపేట ఎంపీడీవో నరేష్ కుమార్, కొత్తపేట సీహెచ్సీ డా. జి.దుర్గాప్రసాద్, గోపాలపురం గవర్నమెంట్ హోమియో డిస్పెన్సరీ డా. అలుగుల రవి రాజశేఖర్, అవంతి ప్రోజన్ ఫుడ్స్ తరపున చిదంబరం, ఈతకోట ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ నుంచి భారతీకుమార్, మడికి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ సుహాసినీరాణి, ఆలమూరు జీహెచ్ఎస్ బి.అప్పాజీ, జొన్నాడ అంగన్వాడీ కార్యకర్త గెద్దాడ ఆదిలక్ష్మి, ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు 596 మార్కులు సాధించిన కలవచర్లకు చెందిన విద్యార్థి పి.మోహనకృష్ణ, 590 మార్కులు సాధించిన కావ్యశ్రీ దుర్గలను ఘనంగా సత్కరించారు. స్వచ్ఛ పురస్కారాలను అందుకున్నవారిని మిగిలినవారు ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది నియోజకవర్గం నుంచి మరిన్ని పురస్కారాలు సాధించాలని అన్నారు. స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామపంచాయతీ మొదలుకొని ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), గుత్తుల రాంబాబు, కేతా శ్రీను, ఈదాల సత్యనారాయణ మూర్తి, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్, కుసంపూడి రామకృష్ణంరాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి బుధవారం విశాఖపట్నం కు చెందిన ఈ కృష్ణకాంత్, నాగమణి దంపతులు రూ.10,116లు; గుంటూరు జిల్లా తుళ్లూరుకు చెందిన ఇక్కుర్తి శ్రీనివాసరావు, సామ్రాజ్యం దంపతులు రూ.5,116లు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

## ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి

- ఐ.పద్మావతి



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలో గురువారం జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని, ఆ సంఘం ఎ.ఎస్.ఆర్. రంపచోడవరం జిల్లా కార్యదర్శి ఐ.పద్మావతి పిలుపునిచ్చారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతు బుధవారం ఆ సంఘం నాయకులు ఇంటింటా ప్రచారం చేసి, కరపత్రాలను పంపిణీ చేశారు. దాతల నుండి విరాళాలను సేకరించారు. కరపత్రాల పంపిణీ, విరాళాల సేకరణకు వెళ్ళిన ఐద్వా మహిళ నాయకులను వ్యాపారులు, ప్రజలు సాదరంగా ఆహ్వానించి, తమవంతుగా విరాళాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా చింతూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీదేవి, రాములమ్మ, జిల్లా కమిటి సభ్యులు చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కప్పల శ్రీధర్ పుట్టినరోజు వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలో ర్యాలి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కి ప్రధాన అనుచరుడు, మాజీ అప్కాస్ డైరెక్టర్, ప్రస్తుతం అంబేద్కర్ కోనసీమ జిల్లా అధికార ప్రతినిధి అయిన కప్పల శ్రీధర్ జన్మదిన వేడుకలు అభిమానులు, కుటుంబ సభ్యులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా ర్యాలి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా రాజమండ్రి వారి బుద్ధుడు కంటి వైద్య నిపుణులు ద్వారా పరీక్షలు నిర్వహించి, సుమారు 80 మందికి పైగా కళ్లజోళ్ళు మందులు ఉచితంగా అందించడం జరిగింది. అదేవిధంగా సుమారు 150 మంది వృద్ధులకు చీరలు, పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ విలువలకు, విశ్వాసనీయతకు, నిలువెత్తు నిదర్శనం, ప్రేమ దయ, జాలికి నిలువెత్తు రూపం, ఆప్యాయత అనురాగాలకు పెట్టింది పేరు, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ చేయుతనిచ్చే ఆపద్బాంధవుడు కప్పల శ్రీధర్ అని, అంతటి గొప్ప మనసున్న వ్యక్తి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయ ప్రయాణంలో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, జడ్పీటీసీ బోనం సాయిబాబు, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ విభాగం జాయింట్ సెక్రటరీ పీఎస్ఆర్ జయపాల్ రెడ్డి, సరళ సత్తిపండు, మెర్ల వెంకటేశ్వర్లు, పువ్వుల వరప్రసాద్, యర్ల రాయుడు, వీరవల్లి సంపతరావు, రాము మిత్తిరెడ్డి చిన్ని, ఉండ్రు నాగరాజు, గూడపాటి రాజేంద్ర, ఇర్లపాటి శాస్త్రి, గూడపాటి శేఖర్, పాలింగి చిట్టిరాజ్, కప్పల దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# దోచిపెట్టిన అధికారులుపై చర్యలు తీసుకోవాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : కోట్ల రూపాయల పోలవరం పరిహారం చట్ట విరుద్ధంగా నాన్ ట్రైబల్స్ కు దోచిపెట్టిన అధికారులుపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను బుధవారం డిమాండ్ చేసారు. అలాగే ఏజెన్సీ చట్టాలు అమలు చేయకుండా, నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్సి ఎస్టి నోటీసులను పట్టించుకోని జిల్లా కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 6, 7 తేదీలలో ఏలూరు జిల్లా కెఆర్ పురం ఐటీడీఏ ప్రాంతంలో పర్యటించిన జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ (ఎన్సి ఎస్టి) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసి ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి సీతారామరాజు జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేసి, వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను కమిషన్ సభ్యులతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పూర్తిగా ఐదో షెడ్యూల్ భూభాగమని ఈ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉందని, ఈ చట్టం ప్రకారం నాన్ ట్రైబల్స్ భూములు అమ్మకాలు, కొనుగోలు పూర్తిగా నిషేధమని, అయినప్పటికీ నాన్ ట్రైబల్స్ మధ్య భూబదలాయింపులు జరుగుతున్నాయని తెలియజేశారు. అలాగే ప్రభుత్వ, ఆదివాసీ, ఆర్ అండ్ బి స్థలాలు, ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు పూర్తిగా నిషేధమని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గుర్తించిన 1000కి పైగా నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాల జాబితాను కమిషన్‌కు అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఎస్‌డిసి వ్యవస్థ ఏజెన్సీలో పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని ఎల్ టి ఆర్ కేసులు వల్ల లాయర్లు, నాన్ ట్రైబల్స్ లబ్ధి పొందుతున్నారు తప్ప ఆదివాసులకు ఎటువంటి న్యాయం జరగడం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన దేవీపట్నం, పోలవరం, చింతూరు, వర రామచంద్రపురం, కూనవరం, ఎటపాక, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 1/70 చట్టానికి విరుద్ధంగా వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని, వాటి నుండి కోట్ల రూపాయలు పోలవరం పరిహారాన్ని అక్రమ మార్గంలో పొంది ఉన్నారని, కమిషన్ల కోసం కక్కుర్తి పడి అధికారులు అర్హత లేని నాన్ ట్రైబల్స్‌కు ప్రభుత్వ ధనాన్ని అధికారులు దోచిపెట్టారని ఆయన కమిషన్‌కి తెలియజేశారు. పలు ఆధారాలతో కూడిన పోలవరం భూ కుంభకోణాలు, కోట్ల రూపాయల పరిహారం పొందిన నాన్ ట్రైబల్స్ జాబితాను కమిషన్‌కు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ క్వారీ విషయంలో ఎన్సి ఎస్టి నుండి జిల్లా కలెక్టర్‌కు నోటీసులు అందినా ఇప్పటివరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎన్సి ఎస్టి నోటీసులు సైతం దిక్కరించిన అల్లూరి జిల్లా కలెక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కమిషన్ కోరారు. స్పందించిన కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పుట్టినరోజు వేడుకలు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ జ్యోతుల చంటిబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో తమ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు ఏర్పాట్లను చేశారు. పుట్టినరోజు సందర్భంగా తమ అభిమానులు, వైసీపీ శ్రేణులు జ్యోతుల చంటిబాబుకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన అభిమానులు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు. చంటిబాబు అభిమానులు తమ పుట్టినరోజును పురస్కరించుకుని వేలాదిగా ఆయన కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తుదూర ప్రాంతాలలో ఉన్న తమ అభిమానులు, తమ స్నేహితులు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వైయస్ సర్పంచ్ బండారు రాజా, దోమాల గంగాధర్, ఇళ్ల అప్పారావు కాపు, సుంకర వీరబాబు, పెంటకోట



నాగబాబు, నక్కిరెడ్డి నాగేశ్వరరావు, మనుగుల పెద్దకాపు, సూరివిల్లి రాంబాబు, బొదిరెడ్డి చక్కర్రావు, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలలో ఉన్న జ్యోతుల చంటిబాబు అనుచరులు, అభిమానులు, వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్, తైక్వాండో పోటీలకు - ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు



సామర్లకోట, మేజర్ న్యూస్ : డి.ఎస్.ఎ.గ్రౌండ్ నందు నా+ఖీ వారు నిర్వహించిన తైక్వాండో క్రీడలో 23కెజీ యు -14 బాయ్స్ విభాగంలో 53 క్రీడాకారులు పోటీ పడగా ప్రతిభ విద్యానికేతన్, సామర్లకోట కి చెందిన బి. చందు కార్తీక్ సెలెక్ట్ అయ్యాడు. అదేవిధంగా హ్యాండ్ బాల్ క్రీడనందు యు-17 గర్ల్స్ విభాగంలో 81 మంది క్రీడాకారులు పోటీపడగా యం. గగన వర్ష సెలెక్ట్ అయ్యింది,యు-14 గర్ల్స్ విభాగంలో 112 మంది పోటీపడగా, యస్. అమృత వైష్ణవి, డి.దేవి సెలెక్ట్ అయ్యారు. వీరిని "ప్రతిభ విద్యానికేతన్ స్కూల్స్ అధినేత యస్. వి.విజీ. ప్రకాష్, పెద్దాపురం ప్రతిభ స్కూల్ డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ ప్రిన్సిపల్ టి. సునీత వైస్-ప్రిన్సిపల్ పి.శ్రీగౌరి, పి.డిలు కె.సాయి లక్ష్మి, వి. మురళి కృష్ణ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఈనెల 12న స్వర్గీయ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన

**- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పోలవరం ఈఈ శ్రీనివాసులు**



జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మూడు కోట్ల 49 లక్షల రూపాయలతో స్వర్గీయ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన మహోత్సవం అక్టోబర్ 12వ తేదీ భారీ మధ్య తరహా, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. బుధవారం మామిడాడలో శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని పోలవరం ఈ ఈ శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, మర్రిపాక గ్రామాలకు సంబంధించిన 3500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఈ నీటి పారుదల పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని అక్టోబర్ 12వ తేదీ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసి ఈ ప్రాంత రైతులతో సభ నిర్వహిస్తామని అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పోలవరం డి ఈ ప్రసాదరావు, పోలవరం ఏఈ సంతోష్, బోదిరెడ్డ సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, వేగి రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, బొడ్డేటి సుమన్, వేగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానంలో కార్తీకమాసం ఏర్పాట్లపై సమీక్ష

**- ముఖ్యఅతిథిగా నియోజకవర్గఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ**



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా తుని శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలోని ప్రకాష్ సదన్‌లో బుధవారం నాడు ఉదయం 11 గంటలకు కార్తీక మాసం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ హాజరై దేవస్థానం అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నీటి విభాగ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం నీటిమట్టం 99.6 ఉందని, తెప్పోత్సవానికి బోటు పంపానదిలో తిరుగుటకు అనుకూలంగా నీరు అవసరమైతే పుష్కర కాలువ, ఏలేరు కాలువ నుంచి నీరు విడుదల చేస్తామని, నీటికి ఎటువంటి కొరత లేదని అన్నారు. సెక్యూరిటీ విభాగం వారు మాట్లాడుతూ స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కార్తీక మాసంలో పంపానదిలో తెల్లవారుజామునఎక్కువ మంది స్నానాలు చేస్తారని అటువంటి వారికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సెక్యూరిటీ గార్డ్ 24 గంటలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులకు హెల్త్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హెల్త్ ఆఫీసర్ అన్నారు. ఈ కార్యక్రమంకి ఈవో వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐ.వి.రోహిత్, పోలీస్ శాఖ సిఐ, ఎస్సై శ్రీహరిబాబు, ఇరిగేషన్, అగ్నిమాపక సిబ్బంది, హెల్త్ మెడికల్ శాఖ అధికారులు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అన్ని రకాల విభాగ అధికారులతో సమీక్ష నిర్వహించి చర్చించారు. అనంతరం కార్తీకమాసం పోస్టర్లు విడుదల చేసి భక్తులు అధిక సంఖ్యలో కార్తీక మాసంలో వచ్చేలా విస్తృత ప్రచారం చేయాలని దేవస్థానం అధికారులు కోరారు.

## తాత్కాలిక బాణాసంచా దుకాణాల ప్రదేశం పరిశీలన

**- పాల్గొన్న రెవెన్యూ, పోలీస్, ఫైర్ అధికారులు**



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలోని స్థానిక సామర్లకోట వెళ్ళే రోడ్డులో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం (తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశం) ను తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, ఎస్సై వి.మౌనిక, ఫైర్ ఆఫీసర్ ఎడిఎఫ్ఓ ఎం.శ్రీహరిజగన్నాధ్‌లు సిబ్బందితో కలసి బుధవారం పరిశీలించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారికి ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేస్తూ, ప్రభుత్వ నిబంధనలు ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## మ్యూజియంను వినియోగంలోకి తీసుకురావాలి

**- కమీషనర్‌కు వినతి**



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్ద పురం మున్సిపల్ కార్యాల యం వెనుక పార్క్‌ను ఆనుకుని ఉన్న మ్యూజి యంను తక్షణమే వినియో గంలోకి తీసుకురా వాలని, బుధవారం పలువురు వైసిపి కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా కమీషనర్‌కు లిఖితపూర్వకంగా వినతిని అందజేశారు. కౌన్సిలర్లు తెలుపుతూ మ్యూజియంను వినియోగంలోకి తీసుకువచ్చి, పట్టణ ప్రజలకు సందర్శనార్థం అవకాశం కల్పించాలని వారు కోరారు. కమీషనర్‌కు వినతిపత్రం అందజేసినవారిలో కౌన్సిలర్ ఆరెళ్ళ వీరరాఘవరావు, కోఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, షేక్ రఫీ, వైసిపి నాయకులు చింతా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పునఃపరిశీలన శిబిరాలు ప్రారంభం

**– జిల్లాలో అప్పీల్ చేసుకున్న 2,231 మంది అర్హులు**
**– కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అక్టోబర్ 8 నుండి జిల్లాలో రాజమహేంద్రవరం, అనపర్తిలో సదరం శిబిరాలు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద వికలాంగుల పునఃపరిశీలన తరువాత కొంతమంది దివ్యాంగుల శాతం తగ్గినట్టు గుర్తించినట్లు జిల్లా డిసిహెచ్ఎస్ డా. ఎం. పద్మ తెలిపారు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ అభ్యంతరాల నేపథ్యంలో సంబంధితులపై తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించిందని చెప్పారు. ఇందుకోసం అప్పీల్ చేసుకున్న వారికి మళ్లీ పరీక్షల అవకాశం కల్పించామని తెలిపారు. ఆ మేరకు అక్టోబర్ 8వ తేదీ నుండి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి, అనపర్తి ఏరియా ఆసుపత్రి, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించి వికలాంగత్వ ధృవీకరణ పత్రాలు (సదరం సర్టిఫికెట్లు) జారీ చేయనున్నట్లు తెలిపారు. బుధవారం, గురువారం, శుక్రవారం ప్రభుత్వ పని దినాల్లో ఈ సదరం శిబిరాలు జరుగనున్నాయని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 2,231 మంది అప్పీల్ చేసుకున్నారని తెలిపారు. ఈ శిబిరాల నిర్వహణ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు జరుగుతుందని ఆమె తెలిపారు. రోజుకు అంగవైకల్యం (లోకోమోటివ్) ఉన్న 30 మందికి, చెవిమాంద్యం ఉన్న 30 మందికి, కంటి చూపు మాంద్యం ఉన్న 20 మందికి, మానసిక లోపం ఉన్న 20 మందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధుల మార్గదర్శకత్వంలో వైద్య పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. అప్పీల్ చేసుకున్న ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన తేదీల్లో ఆయా ఆసుపత్రులకు హాజరై రీ-అసెస్మెంట్ పరీక్షలు చేయించుకోవాలని జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ, డి.ఆర్.డి.ఏ శాఖలు కోరుతున్నాయని డా. పద్మ తెలిపారు. రాజమహేంద్రవరం జీజీహెచ్లో డా. భారత్ కుమార్ జైన్ (ప్రొఫెసర్, ఆఫ్తాల్మాలజీ), డా. మేరీ ఇంద్ర (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈఎన్టి) వైద్య పరీక్షలు నిర్వహించారని, ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ డిపిఎం (పెన్షన్) ఎం. మారుతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 38 కెజిల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

**– రూ.16వేలు జరిమానా**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గత నెల రోజుల నుండి మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్రెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో పట్టణంలో పలు షాపుల వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీకాంత్రెడ్డి తెలుపుతూ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు విక్రయించకూడదని, ఆయన సూచించారు. దీనిలో భాగంగా 38 కెజిల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని రూ.16వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు, తదితరులు ఉన్నారు.

## రీ-సర్వేపై అవగాహన ర్యాలీ

**– పాల్గొన్న తహశీల్దార్ వెంకటలక్ష్మీ**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పెద్దాపురం మండలం ఆనూరు, కొండపల్లి గ్రామలలో రీసర్వేపై అవగాహన ర్యాలీ బుధవారం జరిగింది.ఈ సందర్భంగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలుపుతూ రైతులు ఈ రీ సర్వే కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే రైతులు షెడ్యూల్ ప్రకారం రీ-సర్వేకు హాజరై తమ సొంత పొలం హద్దులు చూపించి, సర్వే చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఈ రీ-సర్వే అత్యంత పారదర్శకంగా, జవాబుదారితనంతో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ రీ-సర్వేకు 9 టీమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ ర్యాలీలో రీసర్వే డిటి ప్రసాద్, సర్వేయర్ దేవుడు, వీఆర్వో వెంకటేశ్వరరావు,పలువురు సచివాలయ సర్వేయర్లు, వీఆర్వోలు, పాల్గొన్నారు.

# జిల్లాలో ఫుడ్ కమిషన్ సభ్యుడు ఈ.లక్ష్మీ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

**– ఆహార నాణ్యత లోపాలపై హెడ్ మాస్టర్కు షోకాజ్ నోటీసు జారీకి ఆదేశాలు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు ఈ. లక్ష్మీ రెడ్డి బుధవారం తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని కోరుకొండ, గోకవరం, రాజమండ్రి రూరల్, రాజమండ్రి అర్బన్ మండలాల్లోని పలు సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, ప్రజా ఆహార పంపిణీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోరుకొండ, గోకవరం, రాజమండ్రి రూరల్ మండలాల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలను, ఆశ్రమ పాఠశాలలు సందర్శించిన ఆయన, అక్కడ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది, ఈ సందర్భంగా అందిస్తున్న ఆహార నాణ్యత తగిన ప్రమాణాల్లో లేనట్లు విద్యార్థుల ఫిర్యాదు మేరకు పరిశీలన చేసి, లోపాల్ని గుర్తించారు. ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గోకవరం జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం (%వీఅఎ-ఋఎ వీముశ్రీ%) అమలును పరిశీలించిన ఆయన, పిల్లల నుండి నేరుగా వివరాలు తెలుసుకున్నారు. కూరలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఇవ్వడం లేదని విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో, ఆ పాఠశాల హెడ్ మాస్టర్పై షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. తదనంతరం, గోకవరం మండలంలోని గుమ్మళ్ళ దొడ్డి రేషన్ దుకాణాన్ని సందర్శించి బియ్యం నాణ్యత, కోడిగుడ్డు బరువు, ఆహార పదార్థాలు పంపిణీ విధానాలను పరిశీలించారు. అనంతరం ఐసీడీఎస్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, శుభ్రత, పిల్లలకు అందించే ఆహారం, రికార్డుల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. సాయంత్రం సమయంలో కోటిపల్లి బస్టాండ్ వద్ద బ్లైండ్ స్కూల్ మరియు బిసి హాస్టల్లను కూడా ఆయన సందర్శించారు. అక్కడి వసతులు, ఆహార సదుపాయాలను పరిశీలించి తక్షణం మెరుగులు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఫుడ్ కమిషన్ సభ్యులు విస్తృత పర్యటన తొలి రోజు సాఫీగా సాగింది. ఈ పర్యటనలో ఇచ్చిన ఆదేశాలు అమలు విషయంలో అన్ని విభాగాధిపతులు ఖచ్చితత్వంతో వ్యవహరించాలని సూచించారు. తొలిరోజు రాజమహేంద్రవరం డివిజన్ లో పర్యటన చేశామని, గురువారం కొవ్వూరు డివిజన్ లో పర్యటన చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో డీఎస్వో వి. పార్వతి, బిసి బి. శశాంక, డీఎం గణేష్ కుమార్, ఏఎస్వో ఎం. నాగంజనేయులు, ఏజీపీవో ఎం. రంగప్రసాద్, ఫుడ్ సేఫ్టీ అధికారి సుప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు వేట్లపాలెం విద్యార్థులు



**సామర్లకోట,మేజర్న్యూస్ :** జిల్లాస్థాయి క్రీడా ఎంపికలు డీఎస్సీ గ్రౌండ్స్ కాకినాడ నందు మంగళవారం నిర్వహించిన క్రీడా పోటీలలో శ్రీ కొండపల్లి గంగన్న మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, వేట్లపాలెం, విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కాబడినారు. అండర్ 14 ఇయర్స్ బీచ్ వాలీబాల్ నందు జి.హేమంత్ మరియు పి. మహేంద్ర ఎంపిక కాబడినారు. అదేవిధంగా అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ రబ్బీలో పి.లికిత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడినది.. ఎంపిక కాబడిన క్రీడాకారుల్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.అనురాధ, విద్యా కమిటీ చైర్మన్ పి.నాగ శివ, శ్రీనివాస్ ఫస్ట్ అసిస్టెంట్,మరియు వేట్లపాలెం గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు, అభినందించినారు.. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను యార్లగడ్డ బంగార్రాజు,మరియు ఎండి ఇబ్రహీంని, శ్రీనివాస్ పిఈటి పాఠశాల ఎస్.ఎం.సి కమిటీ సభ్యులు అభినందించారు.

### కొత్తపల్లి, కాపవరం అంగన్వాడీ సెంటర్స్లో పోషన్ మహా



**పెరవలి, మేజర్ న్యూస్ :** పోషణ మహాకార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి, కాపవరం అంగన్వాడి సెంటర్లలో అక్టోబర్ 8వ తేదీ బుధవారం సూపర్వైజర్ షేక్ హసీనా ఆధ్వర్యంలో ఐవైసిఎఫ్,(బ్రెస్ట్ ఫీడింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆశాకార్యకర్త అలాగే అంగన్వాడి కార్యకర్త, అంగన్వాడి సహాయకురాలు లబ్ధిదారులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో తల్లిపాలు కంపల్సరీ పట్టించాలని ఆరునెలల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలని తల్లిపాలు వల్ల వచ్చే లాభాల గురించి వివరించడం జరిగినది. డెలివరీ అయిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని అలాగే తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం పట్టిస్తూ, తల్లిపాల పట్టించే పొజిషన్ గురించి వివరించడం జరిగింది.

### విలేకరి అడపా వెంకట్రావును పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల



గండేపల్లి ,మేజర్ న్యూస్ :ఆంధ్రప్రభ రిపోర్టర్ అడపా వెం కట రావును ఎమ్మె ల్యే జ్యోతుల నెహ్రూ పరామర్శించారు. గత రెండున్నర నెలలుగా వెంకట్రావు కాలికి ఇన్ఫెక్షన్ వచ్చి గాయం కావడంతో నడవలేని పరిస్థితి నెలకొంది. గండేపల్లి మండలం వాసుదేవ నగర్లో ఉంటున్న వెంకట్రావును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, సీనియర్ నాయకులు భూపాలపట్నం ప్రసాద్, వెంకట్రావు ఆరోగ్య పరిస్థితిపై జరుగుతున్న వైద్యం గురించి తెలుసుకు న్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మెరుగైన వైద్యం అవసర మని సూచించారు. కాకినాడకు సంబంధించిన వైద్యులతో ఫోన్ ద్వారా సంప్రదించారు. హుటాహుటిన కాకినాడ హాస్పిటల్ కు వెళ్ళవలసిందిగా తెలిపారు. సంబంధిత డాక్టర్లను ప్రత్యేక శ్రద్ధ తో వైద్యం చేయాలని తెలిపారు. ఇకపై వైద్యం జరుగుతున్న తీరు ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని హామీ ఇచ్చారు.అదే సమయ ంలో వెంకట్రావును పరామర్శించడానికి కేబుల్ ఆపరేటర్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందారు కృష్ణమూర్తి, సామర్లకోట ఫైబర్ నెట్ ఎండి శ్రీనివాస్ సైతం వెంకట్రావును పరామర్శించారు. కాకినాడలో ఆసుపత్రికి వెళ్లినప్పుడు తాము కూడా కలుస్తామన్నారు. వెంకట్రావు మంచి వైద్యంతో త్వరలో కోలుకొని మంచి ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పూర్వ కోశాధికారి వెలిధి వెంకటరత్నం, సీనియర్ జర్నలిస్టు వట్టూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టివి, బిగ్ టీవీలో ప్రశాంత్‌పై వచ్చిన కథనాన్ని తీవ్రంగా ఖండించిన జనసేన నాయకులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** జనసేన నేత, మంత్రి దుర్గేష్ యొక్క ప్రోగ్రాం కోర్డినేటర్ ప్రశాంత్‌కు వ్యతిరేకంగా బిగ్ టీవీ ఆర్ టివి లలో వచ్చిన కథనాన్ని పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి మరియు పెరవలి మండల జనసేన నాయకులు, కార్యకర్తలు ముక్త కంఠంతో ఖండించారు. అక్టోబర్ 8వ తేదీ బుధవారం పెరవలి దీపిక కళ్యాణమండపంలో సమావేశమైన జనసేన నాయకులు తరుపున పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవి మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు మరియు పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి గా బాధ్యతలు నిర్వహిస్తున్న కందుల దుర్గేష్ పై విమర్శలు చేయటానికి ఏమి లేక, మంత్రి గారి వద్ద కార్యకర్తలు కు, నాయకులకు, అధికారులకు వారధిగా వ్యవహారిస్తూ, సమస్యల పరిష్కారంకు రాత్రింభవళ్ళు కార్యకర్తలు కు అందుబాటులో వుండే ప్రశాంత్ పై విమర్శలు రావటం దురదృష్టకరం అన్నారు. పైగా ఇది జరిగి నెల రోజులు దాటింది అని, ప్రశాంత్ మళ్ళీ పిలిచి పాలెంగి కార్యకర్తతో మాట్లాడి ఇరువురు ఒకరికొకరు సర్దుబాటు చేసుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహారించాలని కోరారు. ఈ వ్యవహారం టీ కప్పులో తుఫాను లాగా ముగిసిపోయిన అంశం అని అన్నారు. కానీ కొంతమంది కుట్రపూరితంగా ఈ వీడియోని నిన్న వదలటాన్ని తప్పుపట్టారు. జనసేన ఆవిర్భావం నుండి బిగ్ టీవీ, ఆర్ టివి యాజమాన్యలు జనసేన ఎదుగుదల కు సహకరించాయని, వాటి పట్ల తమకు గౌరవం ఉందని తెలిపారు. నిన్న న్యూస్ రాగానే మేము సహచర జనసైనికుడితో మాట్లాడతామని చెప్పినప్పటికి, నిన్న రాత్రి ప్రశాంత్ వినకుండా నేనే మరొక సారి మళ్ళీ జనసైనికుడికి సారీ చెప్పటానికి స్వయంగా వారి ఇంటికి రావటం ఆయన చిత్త శుద్ధికి నిదర్శనం. దయచేసి ఇక ఈ అంశానికి ముగింపు పలకాలనీ మీడియా మిత్రులను కోరారు. ప్రస్తుతం మంత్రి దుర్గేష్‌గారి నాయకత్వంలో జనసేన సంస్థగతంగా బలపడే ందుకు కార్యాచరణ సిద్ధం చేయటంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమలను ప్రజలల్లో తీసుకెళ్లేల సమిష్టిగా అందరం కృషి చేస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తులా చినబాబు, చక్రవర్తి, రేలంగి రాజేష్, సంగీత నాగు,కోలా సీతయ్య నాయుడు, మూర్తి, పొపోప్పు శ్రీను, తారక రామారావు,అడ్డగర్ల శక్తిబాబు,దేవా పవన్, శ్రీను, దినేష్ తదితర గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఈ.సి.ఇ విభాగంలో రోబోటిక్స్ ఓరియెంటేషన్ సెషన్

గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెంలో గల ఆదిత్య యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారిచే " ఫ్లాగ్షిప్ రోబోటిక్స్ ఓరియెంటేషన్ సెషన్ " జరిగినదని కళాశాల ప్రో వైస్ –ఛాన్సలర్. డా. ఎ. రమేష్ తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాక్ బోట్స్, హైదరాబాద్, ఫౌండర్ అండ్ సీఇవో శ్రీ మహాన్ ఆర్.కె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఈ సి ఈ విద్యార్థులకు రోబోటిక్స్ ఫండమెంటల్స్ మరియు నూతన ప్రాజెక్ట్స్ ఎలా అభివృద్ధి చేయవచ్చు అని విషయాల గురించి వివరించారు. ప్రో వైస్ –ఛాన్సలర్ డా . ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో అన్ని రంగాలలో రోబోటిక్స్ యొక్క విశిష్టత మరియు ప్రాధాన్యత గురించి వివరించారు. ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు డా.ఆర్. వి. వి. కృష్ణ మరియు సిహెచ్ జానకి దేవి మాట్లాడుతూ విద్యార్థులందరూ రోబోట్స్ ని తయారు చేసే విధానంలోని మెళకువలు మరియు రోబోటిక్స్ పరిశ్రమల్లో వచ్చే ఉద్యోగాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. వై. సుబ్బారావు



మరియు డీన్ కెరీర్ గైడెన్స్ డా.జి.సంజీవ్ రావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు మరియు కోర్ బ్రాంచెస్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎన్.వి.లలిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జి .శ్రీలక్ష్మి మరియు టి.అంజయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

## జడ్డంగి, రేవటిపాలెంలో ఆది కర్మయోగి అభియాన్ ప్రోగ్రాం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి, రేవటి పాలెం గ్రామాలలో ఆధికర్మయోగి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారంపంచాయతీ కార్యదర్శి నాగేష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు గ్రామాల్లో తిరిగి ప్రజలకు కావలసిన అవసరాలను గుర్తించడం జరిగింది. అలానే గ్రామసభలు నిర్వహించి ఆదికర్మ యోగి భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జ్యోతి, గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, టిడిపి నాయకులు గణజాల తాతారావు, పంచాయతీ కార్యదర్శి నాగేష్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు ఉన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ కృషితో నిడదవోలు రోడ్ల మరమ్మత్తులకు రూ.8.30 కోట్ల నిధులు మంజూరు

**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** మంత్రి కందుల దుర్గేష్ నిరంతర సమన్వయం, కృషితో నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లోని రోడ్లకు మహర్ధశ పట్టనుంది. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు లో దాదాపు 17 కి. మీ పొడవైన రెండు రహదారుల మరమ్మత్తులకు రూ.8.30 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా 8.65 కి. మీల పొడవైన కానూరు–గోపవరం రోడ్డు, ఖండవల్లి ప్రధాన రహదారి మరమ్మతులకు రూ.4.15 కోట్లు,8.25 కి.మీ పొడవైన దువ్వ–తీతలి మునిపల్లి రహదారికి రూ.4.15 కోట్లు విడుదల అయ్యాయి.మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో గత ప్రభుత్వంలో అడుగుకో గోతితో ఇబ్బంది పడిన వాహనదారుల కష్టాలకు ఇక కాలం చెల్లినట్లే. త్వరలోనే టెండర్లు పిలిచి వాహనదారులకు మార్గం సుగమం చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి చర్చించి నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు కేవలం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రిందే దాదాపు రూ.15.5 కోట్లు ఖర్చు చేసి రోడ్లనువేశామన్నారు. లింకు రోడ్లను సీసీ రోడ్లుగా మార్చామన్నారు.



ఇప్పటికే చాలా రోడ్లు ప్రారంభిం చామని, రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణంలో, ఇతరత్రా మండలాల్లో మరిన్ని లింకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే రాష్ట్రంలోని పలుచోట్ల రోడ్ల స్థితి, ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాల ప్రభావం, ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఏపీలో 274 రహదారుల మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్ల నిధులు మంజూరు చేయగా అందులో నిడదవోలు నియోజకవర్గంలోని ప్రధాన రహదారులకు నిధులు మంజూరు చేయమని మంత్రి దుర్గేష్ ఇచ్చిన ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరించి దాదాపు 8.30 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులను మంజూరు చేస్తూ ఉత్తర్వుల జారీ చేయబడ్డాయని, రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ హైవేస్ 108 పనులకు రూ.400 కోట్లు, జిల్లా రోడ్లలో 166 పనులకు రూ.600 కోట్లు మంజూరు అయినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

## జెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం ప్రారంభించిన ముద్రగడ గిరి



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలో జేవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవి మండపం వద్ద బుధవారం భారీ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. గత 15 సంవత్సరాలగా ఏలేశ్వరం పట్టణం లింగవరం కాలనీ నందు జువ్విన వీర్రాజు వీరరాఘవమ్మ , దంపతుల చేతులు మీదుగా, ప్రజల సహకారంతో దేవి నవరాత్రుల అనంతరం ఈ అన్నదానం చేపడుతున్నామని అన్నారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా జెవిఆర్ ట్రస్ట్ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని జువ్విన వీర్రాజు, వీరరాఘవమ్మ తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో ఈ అన్నదానంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు, సఖిరెడ్డి బుజ్జి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అడబాల వెంకటేశ్వరరావు, గోలి శ్రీరాములు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు తండ్రి సీనియర్ టిడిపి నాయకులు అడబాల ముసలయ్య (చంటి) అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జగంపేట మండలం రామవరం గ్రామంలోని వెంకటేశ్వరరావు స్వగృహంలో చంటి తనయులు పెదబాబు, నాగ గణేషరావు, వెంకటేశ్వరరావు లను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం జగ్గంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు, గోలి శ్రీరాములు భార్య వరహాలమ్మ ఇటీవల మరణించడంతో డాక్టర్ గోలి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, జీను మణిబాబు, అనుకూల శ్రీకాంత్, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, సర్వసిద్ధి లక్ష్మణరావు, మండపాక అప్పన్న దొర, వెలిశెట్టి శ్రీను, వేలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్,సిరపు బాలురెడ్డి, చెలికానిహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట

– శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ విధానంతో సామాన్య ప్రజలకు ఊరట కలుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మెయిన్ రోడ్ నందు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్థానిక దుకాణాల వద్దకు వెళ్లి సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జిఎస్టీ నూతన సంస్క రణల ద్వారా చేకూరె ప్రయోజనాలను కొండబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి బూరయ్య, గుజ్జు లక్ష్మణరావు, మనోహర్ గుప్తా, రిక్కా లక్ష్మి, ముత్యాల రాణి, విస్సంశెట్టి బాబ్జి, పొంగా బుజ్జి, సాగర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ కృషితో...

# రూ.8.30 కోట్ల నిధులు మంజూరు

**త్వరలోనే దాదాపు 17 కి.మీల రహదారి మరమ్మత్తుల ప్రక్రియ ప్రారంభం..**
**నిరంతరం సమన్వయం, కృషితో నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధి కోసం పరితపిస్తున్న మంత్రి కందుల దుర్గేష్..**
**ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో**

మంత్రి కందుల దుర్గేష్ నిరంతర సమన్వయం, కృషితో నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లోని రోడ్లకు మహర్దశ పట్టనుంది. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలులో దాదాపు 17కి.మీ పొడవైన రెండు రహదారుల మరమ్మత్తులకు రూ. 8.30 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా8.65కిమీల పొడవైన కానూరు–గోపవరం రోడ్డు,ఖండవల్లి ప్రధాన రహదారి మరమ్మతులకు రూ. 4.15 కోట్లు,8.25 కి.మీ పొడవైన దువ్వ–తీతలి మునిపల్లి రహదారికి రూ. 4.15 కోట్లు విడుదల అయ్యాయి. మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో గత ప్రభుత్వంలో అడుగుకో గోతితో ఇబ్బంది పడిన వాహనదారుల కష్టాలకు ఇక కాలం చెల్లినట్లే. త్వరలోనే టెండర్లు పిలిచి వాహనదారులకు మార్గం సుగమం చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిసి చర్చించి నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు కేవలంఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల క్రిందే దాదాపు రూ. 15.5కోట్లుఖర్చు చేసి రోడ్లను వేశామన్నారు. లింకు రోడ్లనుసీసీరోడ్లుగా మార్చామన్నారు. ఇప్పటికే చాలా రోడ్లు ప్రారంభించామని, రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణంలో, ఇతరత్రా మండలాల్లో మరిన్ని లింకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే రాష్ట్రంలోని పలుచోట్ల రోడ్ల స్థితి,ఈమధ్యకాలంలో కురిసిన వర్షాల ప్రభావం, ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఏపీలో 274 రహదారుల మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1000 కోట్ల నిధులు మంజూరు చేయగా అందులో నిడదవోలు నియోజకవర్గంలోని ప్రధాన రహదారులకు నిధులు మంజూరు చేయమని మంత్రి దుర్గేష్ ఇచ్చిన ప్రతిపాదనలకు ప్రభుత్వం అంగీకరించి దాదాపు 8.30 కోట్ల నిధులు మంజూరు చేసింది.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారుఇప్పటికే పాలనాపరమైన అనుమతులను మంజూరు చేస్తూ ఉత్తర్వుల జారీ చేయబడ్డాయని, రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ హైవేస్ 108 పనులకు రూ. 400 కోట్లు, జిల్లా రోడ్లలో 166పనులకు రూ. 600 కోట్లు మంజూరు అయినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు...

# నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటన



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గంలో పర్యటిస్తారు. గన్నవరం విమానాశ్రయం నుంచి రాజమండ్రి విమానాశ్రయం చేరుకుని హెలికాప్టర్ ద్వారా కాకినాడ పోలీసు గ్రౌండ్ చేరుకుని కలెక్టర్ కార్యాలయంలో ఉప్పాడ ప్రాంత మత్స్యకారుల సమస్యలపై అధికారులు, మత్స్యకారనాయకులతో సమావేశమై స్వయంగా తెలుసుకుంటారు. సమీక్ష అనంతరం ఉప్పాడ చేరుకుని సముద్ర జలాలు కాలుష్యం అవుతున్నాయని మత్స్యకారులు చెబుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకొని...ఆప్రాంతం పరిశీలించేందుకు సముద్రంలో ప్రయాణించనున్నారు.

ఉప్పాడలో మత్స్యకారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పిఠాపురం నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే అవకాశం ఉంది. అనంతరం రాజమండ్రి విమానాశ్రయం నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని తమ నివాసానికి వెడతారు. ఈమేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బాణాసంచా పేలుడు ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన వాసంశెట్టి సత్యం





**– ప్రమాదం చాలా దురదృష్టకరం**
**– మృతుల కుటుంబాలకు సంతాపం**

**రాయవరం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బుధవారం జరిగిన బాణాసంచా పేలుడు సంభవించన ప్రాంతాన్ని కూటమి పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఆర్డీవో అఖిల, పోలీసు, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రమాదంలో మొత్తం ఏడుగురు చనిపోవడం, ముగ్గురు తీవ్రంగా గాయపడడం దురదృష్టకరమన్నారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్, అధికారులను కోరారు. వాసంశెట్టి సత్యం వెంట కూటమి పార్టీ నాయకులు, ఎస్.కె.పి.పి. ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, ఉండవిల్లి శివ, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, గడి గోవిందు తదితరులు పాల్గొని బాధిత కుటుంబ సభ్యులకు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు శ్రీనగర్ ఆదిత్య విద్యార్థులు




కాకినాడ, మేజర్ న్యూస్ : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అధారిటీ గ్రౌండ్‌లో జరిగిన క్రీడల్లో కాకినాడ, శ్రీనగర్ ఆదిత్య పాఠశాలకు చెందిన 28 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక కావడం ఆనందాన్నిచ్చిందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్ మాట్లాడుతూ ఆదిత్య స్కూల్, శ్రీనగర్ స్కూల్ విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని, ఇప్పటికే తమ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో జాతీయస్థాయిలో ప్రతిభ చూపారన్నారు. అదేవిధంగా జూడో, సాఫ్ట్ టెన్నిస్, లాన్ టెన్నిస్, స్క్వాష్, తైక్వాండో, రెస్లింగ్, సాఫ్ట్‌బాల్, స్కేటింగ్, హ్యాండ్‌బాల్, నెట్‌బాల్, హాకీ తదితర అన్ని విభాగాల్లో తమ విద్యార్థులు క్రీడా నైపుణ్యం ప్రదర్శించి చక్కని గుర్తింపు పొందారని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లో కూడా రాణించడం అత్యంత గర్వకారణం అన్నారు. తదనంతరం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుల బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి, ఉపాధ్యాయులు అభినందించారు.

## జగన్మోహిని కేశవ స్వామి హుండీ లెక్కింపు

**– ఆదాయం రూ.11.96 లక్షలు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ & గోపాలస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 6 నెల 19 రోజులకు రూ. 11.96.790లు, పలు దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ నోట్లు సమకూరాయి. ఉమా కమండలేశ్వరస్వామివారి ఆలయ హుండీలు లెక్కింపు జరుపగా 6 నెలల 19 రోజులకు రూ. 2,64,918లు ఆదాయం సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, ఈవో మీసాల రాధాకృష్ణ, ధర్మకర్తలు, గ్రామస్తులు, ఆలయ అర్చకులు ఉన్నారు.

## మౌలిక సదుపాయాల అభివృద్ధికి నోచుకోని పర్లవపేట చేపల మార్కెట్

**– కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టాలి**
**– ఆర్‌సిపిఐ**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ స్మార్ట్ సిటీ పరల్లోపేటలో స్థానిక చేపల మార్కెట్ గత 20 సంవత్సరాలుగా మౌలిక సదుపాయాలు అభి,వృద్ధికి నోచుకో వడం లేదని పరలోపేట ప్రజలు, మార్కెట్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ మాట్లాడుతూ ప్రభు త్వాలు మారినప్పుడల్లా స్మార్ట్ సిటీ నినాదంతో ఎనలేని అభివృద్ధి చేశామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎక్కడ నగర అభివృద్ధి కనబడడం లేదని తెలిపారు, పరలోపేట చేపలు మార్కెట్లో తక్షణమే స్లాబ్ నిర్మించి మార్కెట్ ని అభివృద్ధి చేయాలని, మరియు విశ్రాంతి గదులు నిర్మించాలని, పారిశుద్ధ్య పనులు చూడాలని కోరారు. మార్కెట్ నిర్మాణం చేసేవరకు మత్స్యకారులకు అండగా నిలుస్తామని, పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.